# దృపల్ సూచనల పత్రం
# స్పోకన్ టుటోరియల్ టిమ్
# ఐఐటి బాంబే

## 1. అభ్యసించే విధానం

1. మీకు స్పోకన్ టుటోరియల్స్ మరియు ఫైల్స్ యొక్క సెట్ ఇవ్వబడినది.
2. మీరు ఒక్క సారికి ఒక టుటోరియల్ ని మాత్రమే పూర్తి చేయగలరు.
3. మీరు ఒక స్పోకన్ టుటోరియల్ని విని, వీడియో లో చూపిన అన్నీ సోపానాలను సైడ్ బై సైడ్ పద్ధతి ద్వారా మననం చేయండి.
4. మీకు పైన సూచించిన పద్దతి కష్టంగా అనిపిస్తే, ఒక సారి ట్యుటోరియల్ ని పూర్తిగా విని, దానిని రెండవసారి వినే సమయంలో అభ్యాసం చేయవచ్చు.

## 2. దృపల్

1. మీ కంప్యూటర్ లో స్పోకన్ అనబడే ఫోల్డర్ ని కనుగొని, దానిని తెరవండి (లేదా మీ సమన్వయకర్త( కో-ఆర్డీనేటర్) / బోధకుడుని అడగండి)
2. ఇండెక్స్.ఎచ్ టి ఎం ఎల్ ఫైల్ పై రైట్ క్లిక్ చేసి, ఫేయార్ ఫాక్స్ లేదా క్రామ్ వాడి తెరవండి. ఇంటర్నెట్ ఎక్స్ప్లోరర్ని ఉపయోగించి తెరవకండి. IE ద్వారా స్పోకెన్ ట్యుటోరియల్స్ సరిగా అమలు కాకపోవచ్చు.
3. క్రింద చూపిన సోపానాలు పని చెయ్యకపోతే, మీరు ఉపయోగిస్తున్న బ్రౌసర్ ని తనిఖీ చేయండి. ఇంటర్నెట్ ఎక్స్ప్లోరర్ని ఉపయోగిస్తున్న ట్లయితే, దయచేసి దానిని మూసివేయండి మరియు ఫయర్ ఫాక్స్ లేదా క్రోమ్ తో మరలా తెరవండి.
4. అప్రమేయంగా సైడ్-బై-సైడ్ పద్ధతి కనిపిస్తుంది. ఇది సులభమైన స్వీయ-అభ్యాసం విధానాన్ని వివరిస్తుంది. మొదట ఈ ట్యుటోరియల్ని వినండి. ఈ పద్ధతిని పాటించి ద్రుపల్ ని స్పోకన్ ట్యుటోరియల్స్ ఉపయోగించి నేర్చుకోవచ్చు.
5. తేరా యొక్క పై భాగం లో సెలెక్ట్ ఫాస్ క్యాటగరి(Select Foss Category) డ్రాప్ డౌన్ పై క్లిక్ చేసి ద్రుపల్ ఎంచుకోండి.
6. సెలెక్ట్ ల్యాంగ్వేజ్ డ్రాప్ డౌన్ పై క్లిక్ చేసి, దాని లో, అందుబాటులో ఉన్న భాషాల నుండి మీరు నేర్చుకోవాలనుకుంటున్న భాషా మాధ్యమాన్ని ఎంచుకోండి.
7. సబ్ మిట్ బటన్ పై క్లిక్ చేయండి.
8. మీ ఎంపిక ఆధారంగా ట్యుటోరియల్స్ యొక్క ఒక జాబితా కనిపిస్తుంది.
9. జాబితా లో ఉన్న మొదటి టుటోరియల్ తో ప్రారంభించండి.

## 3. మొదటి టుటోరియల్ : దృపల్ యొక్క ఓవర్ వ్యూ

1. ఓవర్ వ్యూ ఆఫ్ దృపల్ టుటోరియల్ని కనుగొనండి.
2. ఈ టుటోరియల్ దృపల్ గురించి మరియు ఈ టుటోరియల్ సిరీస్ యొక్క పర్యావలోకనాన్ని వివరిస్తుంది.
3. మీరు మాట్లాడే కంటెంట్ కోసం ఉపశీర్షిక టెక్స్ట్ ని వీక్షించాలనుకుంటే, స్పోకన్ ఫోల్డర్ లోని README.txt లో ఇచ్చిన సూచనలను అనుసరించండి.
4. ప్లేయర్ పై క్లిక్ చేసి టుటోరియల్ చూడగలరు.

5. ఈ టుటోరియల్ పూర్తయిన తరువాత, ప్లే లిస్ట్ విండో లోని తదుపరి ట్యుటోరియల్ ఇన్స్టలేషన్ అఫ్ ద్రుపల్ పై క్లిక్ చేయండి.

**4. రెండవ టుటోరియల్: దృపల్ సంస్థాపన**

1. ఇన్స్టలేషన్ అఫ్ ద్రుపల్ టుటోరియల్ని కనుగొనండి.
2. ఈ టుటోరియల్ బిట్ నామి దృపల్ స్టాక్ ని ఉపయోగించి దృపల్ 8 ని విండోస్ ఓఎస్ మరియు ఉబంటు లినక్స్ ఓఎస్ పై ఎలా ఇంస్టాల్ చేయాలో వివరిస్తుంది.
3. మీ సిస్టం నిర్వాహకుడు మీ కంప్యూటర్ పై బిట్ నామి ద్రుపల్ ని ఇదివరకే సంస్థాపన చేసి ఉండవచ్చు.
4. సైడ్-బై-సైడ్ పద్ధతి ని ఉపయోగించి అభ్యసించడానికి, ట్యుటోరియల్ కలిగి ఉన్న వెబ్ బ్రౌజర్ యొక్క పరిమాణాన్ని మీ స్క్రీన్ యొక్క ఎడమ అర్ధ భాగానికి సర్దుబాటు చేయండి. కుడి సగం భాగం లో ఫైల్ బ్రౌజర్ /ఎక్స్ ప్లోరర్ ని తెరిచి సర్దుబాటు చేయండి.
5. మీరు లినక్స్ యూసర్ అయితే, వీడియో లో 6:51 నిమిషాల వరకు దాటవేసి, అక్కడ నుండి సూచనలను అనుసరించండి.
   7:09 నిమిషం వద్ద ట్యుటోరియల్ మిమల్ని drupal-8.1.3-0 ఫోల్డర్ ని తెరవరమంటుంది.
   మీ సిస్టమ్ లో ద్రుపల్ యొక్క కొత్త వెర్షన్ ఉంటే, ఫోల్డర్ పేరులో సంఖ్య యొక్క విలువ ఎక్కువ ఉంటుంది. దీనికి బదులుగా ఆ ఫోల్డర్ ని తెరవండి.
6. విండోస్ వినియోగదారులు వీడియో లో నేరుగా 7:27 వద్దకు వెళ్ళి, బిట్ నామి ద్రుపల్ మేనేజర్ టూల్ ని ఎలా తెరవాలో నేర్చుకోండి.
7. సర్వర్ లను ప్రారంభించడానికి సూచనలను అనుసరించండి.
8. 8:33 నిమిషం వద్ద మీరు Go to Application క్లిక్ చేస్తే, బిట్ నామి ద్రుపల్ స్టాక్ శీర్షిక గల ఒక కొత్త విండో తెరుచుకుంటుంది. అది గనక కొత్త ట్యాబ్ లో తీర్చుకుంటే, ఒక కొత్త విండో సృష్టించడానికి దానిని బయటకు క్లిక్ మరియు డ్రాగ్ చేయండి.
9. సైడ్-బై-సైడ్ పద్ధతి ని అనుసరించడానికి, పైన పేర్కొన్న బిట్ నామి ద్రుపల్ స్టాక్ విండోని పునఃపరిమాణం చేసి, మీ కంప్యూటర్ తేరా యొక్క కుడి సగ భాగం లో సర్దుబాటు చేయండి.
10. మీ ద్రుపల్ వెబ్ సైట్ యొక్క ముఖ్య పేజీ ని తెరుచుటకు Access Drupal క్లిక్ చేయండి.
11. 9:00 నిమిషాల వరకు ట్యుటోరియల్ ని అభ్యసించడం కనసాగించండి. ఇక్కడ యూసర్నేమ్ ని అడ్మిన్ గా మరియు పాస్ వర్డ్ ని drupal8gr8 గా అందించండి (అది భిన్నంగా ఉంటే మీ సమన్వయకర్త / బోధకుడుని సంప్రదించండి)
12. అలా కొనసాగి ట్యుటోరియల్ పూర్తీ చేయండి.

**5 మూడవ టుటోరియల్: కంటెంట్ మేనేజ్మెంట్ ఇన్ అడ్మిన్ ఇంటర్ఫేస్**

1. ఒక వేళ వెబ్ సర్వర్ లు నడవక పొతే లేదా మీరు గనక ఇదివరకే లాగిన్ అవ్వకపోతే, నాలుగోవ విభాగం లోని 5 నుండి 11 సోపానాలను ఉపయోగించి:
a ) సర్వర్ లను ప్రారంభించండి మరియు ద్రుపల్ యొక్క ముఖ్య పేజీ ని యాక్సిస్ చేయండి మరియు
b ) అడ్మిన్ వాలే లాగిన్ అవ్వండి.

మీరు మళ్ళీ కొత్తగా మీ Drupal సైట్ పై పని చేయాలనుకుంటే పైన పేర్కొన్న వాటిని తనిఖీ చేయాల్సి ఉంటుంది.

కంప్యూటర్ షట్ డౌన్ అయినప్పుడు, బ్రౌజర్ కాష్ ని క్లియర్ చేసినప్పుడు మొదలైన వాటిలో సర్వర్ లు ఆగిపోయి మిమల్ని లాగ్ అవుట్ చేస్తాయి. లేక పాతే మీరు మునుపటి ట్యుటోరియల్ నుండి కొనసాగించవచ్చు.

2. ప్రస్తుత ట్యుటోరియల్ యొక్క క్రింది భాగానికి స్క్రోల్ చేసి కోడ్ ఫైల్ విభాగాన్ని కనుగొనండి. ఫైల్ పై క్లిక్ చేసి డౌన్ లోడ్ చేయగలరు (జిప్ ఆర్కైవ్). అందులో ట్యుటోరియల్ లో ఉపయోగపడే logo.png ఫైల్ ఉంది. ట్యుటోరియల్ లో సూచించిన విధముగా, ఆ ఫైల్ మీ ఫోల్డర్ లోకి కాపీ చేసుకొని ఉపయోగించవచ్చు.
3. ఈ ట్యుటోరియల్ పూర్తి చేసిన తరవాత, మీ లెర్నింగ్ని ప్రభావవంతం చేయుటకు అందించిన అసైన్మెంట్ విభాగంలోని సమస్యలను పూర్తి చేయండి.

## 6. తదుపరి ట్యుటోరియల్స్

అయిదవ విభాగం లో పేర్కొన్న పద్ధతిని అనుసరించి ద్రుపల్ యొక్క అన్ని ట్యుటోరియల్స్ ని పూర్తి చేయండి. ముఖ్యంగా ప్రతి ట్యుటోరియల్ కోసం ఈ క్రింది వాటిని చేయండి:

1. సర్వర్ నడవక పాతే సర్వర్ ని మొదలు పెట్టండి.
2. నిర్వాహకునిగా లాగిన్ అవ్వండి, ఒక వేళా లాగిన్ కాకపోతే
3. కోడ్ ఫైళ్ళు ని డౌన్లోడ్ మరియు కాపీ చేసుకొని, ఉపయోగించండి
4. ఇచ్చిన అసైన్మెంట్ లను పూర్తి చేయండి.

## 7. మీ ఇంగ్లీష్ ని మెరుగు పర్చుకోండి

1. మీకు ఇంగ్లీష్ భాషలో బాగా ప్రావీణ్యం లేక పోవచ్చు. అందుకే మేము ఈ ట్యుటోరియల్స్ని అనేక ఇతర భాషల్లో అనుకరణ(డబ్) చేసినాము. వాటిలలో నుండి మీరు మీకు సరిపడేది ఎంచుకోవచ్చు.
2. మీరు గనక ఈ ట్యుటోరియల్స్ ని ఇతర భాష లో ఆభ్యసిస్తే, దయచేసి వాటిని మరల ఇంగ్లీష్ లో అభ్యసించండి. దానితో మీ ఇంగ్లీష్ భాష నైపుణ్యం కూడా మెరుగు అవుతుంది.
3. ప్రస్తుతం అందుబాటులో లేని భాషలలో ఈ ట్యుటోరియల్స్ ని మీరు డబ్ చెయ్యాలనుకుంటే, దయచేసి మాకు తెలియజేయండి.